విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 10-04-2025 సంపుటి : 06 సంచిక : 331 పేజీలు : 8 వెల : రూ 1-00

## మాజీ మంత్రి కారుమూరిపై టీడీపీ నేతల ఫిర్యాదు

గుంటూరు మాజి మంత్రి కారుమూరి నాగేశ్వర రావుపై టీడీపీ అధికార ప్రతినిధి కనపర్తి శ్రీను, మద్దిరాల మ్యాని, వేములపల్లి బుజ్జి పోలీసులకు పిర్యాదు చేసారు. మాజీ మంత్రి వైసీపీ నేత కారుమూరి నాగేశ్వరరావు వైసీపీ ఆత్మీయ సమావేశంలో అవాకులు చవాకులు పేలుతున్నాడు. గుంటూరు అవతల వాళ్ళని ఇవతల వాళ్ళని నరేకేస్తాం.. పోడిచేస్తాం అని ఇష్టానుసారంగా మాట్లాడుతుంటే చూస్తూ ఊరుకోవాలా? మా నాయకుడు క్రమశిక్షణతో చేతులు కట్టేశాడు లేకపోతే వైసీపీ నేతలు కార్యకర్తలు రాష్ట్రం వదిలి ఎప్పుడో పారిపోయే వాళ్ళు. టీడీఆర్ బాండ్ల కుంభకోణంలో ప్రధాన సూత్రధారి కారుమూరి నాగేశ్వరరావు కూడా మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు.

# ఏలూరు, కడప జిల్లాల్లో పర్యటించనున్న నారా చంద్రబాబు నాయుడు



అమరావతి, ఏప్రిల్ 9: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 11, 12 తేదీల్లో ఏలూరు, కడప జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ రెండు రోజుల పర్యటన ప్రయాణ ప్రణాళికను ముఖ్యమంత్రి కార్యాలయం ఖరారు చేసింది.పర్యటనలో భాగంగా ఈ నెల 11వ తేదీ శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లిలోని తన నివాసం నుండి ఉదయం 10:00 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామానికి చేరుకుంటారు. అక్కడికి చేరుకున్న తర్వాత, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలుకుతారు. ఆ తరువాత ఆయన వెనుకబడిన తరగతుల సమాజ సభ్యులతో వారి కార్యాలయంలో సంభాషిస్తారు. ఉదయం 11:30 గంటలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థానిక ప్రజా వేదికలో ప్రజా సంభాషణను నిర్వహిస్తారు. దీని తరువాత, ఆయన పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులతో సమావేశాలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2:30 గంటలకు ఆయన హెలికాప్టర్‌లో విజయవాడ (గన్నవరం విమానాశ్రయం)కి తిరిగి రానున్నారు.ఒక గంట విరామం తర్వాత, ముఖ్యమంత్రి మధ్యాహ్నం 3:30 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి సాయంత్రం 4:30 గంటలకు కడప విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో ప్రయాణించి సాయంత్రం 5:00 గంటలకు ఒంటిమిట్టలోని టీటీడీ అతిథి గృహానికి చేరుకుంటారు. సాయంత్రం 6:00 గంటలకు, ఆయన ఒంటిమిట్టలోని శ్రీ కోదండ రామ స్వామి ఆలయానికి వెళ్లి, ప్రభుత్వం తరపున స్వామివారికి ఉత్సవ పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.అనంతరం సాయంత్రం 6:45 గంటల నుంచి రాత్రి 8:30 గంటల వరకు జరిగే ఒంటిమిట్ట సీతారామ కల్యాణం ఉత్సవాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. ఈ కార్యక్రమం తర్వాత, ఆయన రాత్రి 8:40 గంటలకు టిటిడి గెస్ట్‌హౌస్‌కు తిరిగి వచ్చి ఆ రాత్రికి బస చేస్తారు.మరుసటి రోజు, 12వ తేదీ శనివారం, ఉదయం 9:00 గంటలకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప విమానాశ్రయానికి చేరుకుని ప్రత్యేక విమానంలో బయలుదేరుతారు. ఆయన ఉదయం 10:30 గంటలకు గన్నవరం విమానాశ్రయంలో దిగి, రోడ్డు మార్గంలో ఉండవల్లిలోని తన నివాసానికి తిరిగి చేరుకుంటారు.

# తిరుమల, శ్రీకాళహస్తి భక్తుల కోసం కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం..!!



న్యూఢిల్లీ: కేంద్ర మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. మూడో సారి అధికారం లోకి వచ్చిన తరువాత మోదీ ప్రభుత్వం ఏపీకి సంబంధించి పలు ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా జరిగిన మంత్రివర్గ భేటీలో సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న తిరుపతి – కాట్పాడి లైన్ డబ్లింగ్ కు ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా తిరుపతి, శ్రీ కాళహస్తికి వచ్చే ప్రయాణీకులతో పాటుగా విద్య, వైద్య సంస్థలు ఎక్కువగా ఉండటంతో ఈ ప్రాంతానికి లబ్ధి కలగనుంది. కేంద్రం మంత్రివర్గ భేటీలో తిరుపతి నుంచి కాట్పాడి వరకు రూ.1,332 కోట్లతో డబ్లింగ్ పనులకు ఆమోదం లభించింది. ఇందుకు సంబంధించిన వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోట క్షేత్రాలకు లక్షల్లో భక్తులు తరలి వస్తారని చెప్పారు. తిరుపతి, వెల్లూరు ప్రాంతాలు వైద్య, విద్య హబ్‌లుగా ఉన్నా యని అన్నారు. దీనితో రాయలసీమ రీజియన్‌కు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. అదే విధం గా ఎలక్ట్రానిక్స్, సిమెంట్, స్టీల్ తయారీ కంపెనీలకు కూడా లబ్ధి పొందుతాయని అశ్వినీ వైష్ణవ్ వివరించారు. భారతదేశంలో మొదటి రైలు మార్గం ఏ ప్రాంతాల మధ్య ప్రారంభించారు..? ముంబై–పూణే ముంబై – థానే ఢిల్లీ –ఆగ్రా చెన్నై –అరక్కోణం తాజాగా ఆమోదం పొందిన ఈ ప్రాజెక్టు ద్వారా చిత్తూరు, తిరుపతి, వెల్లూరు జిల్లాకు లబ్ధి చేకూరు తుందని అశ్వినీ వైష్ణవ్ చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్టులో 17 మేజర్, 327 మైనర్ వంతెనలు వస్తున్నాయని చెప్పారు. అదేవిధంగా 7 పైవంతెనలు, 30 అండర్ పాస్ బ్రిడ్జ్‌లు రానున్నట్లు తెలిపారు. 104 కి.మీ మార్గం రోడ్డుకు బదులు రైలు మార్గానికి రద్దీ మళ్లుతుందని వివరించారు. తద్వారా 20 కోట్ల కిలోల కార్బన్‌డయాక్సైడ్ తగ్గుతుందని తెలిపారు. అదేవిధంగా 4 కోట్ల లీటర్ల డీజిల్ పొదుపు అవుతుందని వెల్లడించారు. ఇప్పటికే సర్వే రిపోర్టులు పూర్తి కావటం..ఇక, ఇప్పుడు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర పడటంతో త్వరలోనే డబ్లింగ్ కు సంబంధించిన ప్రక్రియ మొదలు పెట్టే అవకాశం కనిపిస్తోంది.

# సీఎం రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ గుడ్ న్యూస్..!




న్యూఢిల్లీ: భారతీయ రైల్వేను ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలన్న దృక్పథంతో కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా "అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" (ంబూ) ద్వారా దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్తోంది. ఈ పథకం కింద, తెలంగాణ రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లను రూ. 2,737 కోట్లతో ఆధునీకరించేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ దిశగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2023 ఆగస్టు, 2024 ఫిబ్రవరిలో ముఖ్యమైన శంకుస్థాపనలు చేశారు. ఈ విస్తృత ప్రణాళికలో భాగంగా భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ కూడా అత్యాధునిక సౌకర్యాలతో పునర్నిర్మాణం చేపట్టారు. ఈ స్టేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉంది. ఇది కేవలం రవాణా కేంద్రంగా మాత్రమే కాక, ప్రసిద్ధ శ్రీ రామచంద్ర స్వామి ఆలయంకు ప్రవేశ ద్వారంగా ప్రసిద్ధి చెందింది. ప్రతి సంవత్సరం లక్షలాది భక్తులు, పర్యాటకులు ఈ స్టేషన్ ద్వారా భద్రాచలాన్ని సందర్శిస్తారు. చారిత్రక ప్రాధాన్యత భద్రాచలం రోడ్ స్టేషన్‌కు గొప్ప చరిత్ర ఉంది. నిజాం హయాంలో బొగ్గు రవాణా కోసం ఈ స్టేషన్ నిర్మించబడింది. అనంతరం హైదరాబాద్, విజయవాడ, వరంగల్ వంటి నగరాలతో కనెక్టివిటీ పెరిగి, ఇది కీలకమైన రైల్వే హబ్‌గా మారింది. ఇటీవల భద్రాచలం రోడ్ – సత్తుపల్లి మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మించబడింది, ఇది సింగరేణి కాలరీస్ కంపెనీ , దక్షిణ మధ్య రైల్వే సంయుక్త ప్రాజెక్టుగా అభివృద్ధి చెందింది. పురోగమిస్తున్న అభివృద్ధి పనులు ఈ స్టేషన్‌ను రూ. 25.41 కోట్ల అంచనా వ్యయంతో మరింత ఆధునికంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రయాణికుల సౌలభ్యం కోసం లిఫ్టులు, ఎస్కలేటర్లు, అధునాతన వెయిటింగ్ హాల్స్, మరుగుదొడ్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతోంది. ప్రస్తుతం 45% పైగా పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులు వేగంగా పూర్తిచేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారు స్టేషన్ ముఖద్వారం నూతన రూపంలో మెరుగుదల ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ప్రవేశ ద్వారాన్ని ఆకర్షణీయంగా రూపుదిద్దుతున్నారు. 12 మీటర్ల వెడల్పు ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఒక లిఫ్టు, ఒక ఎస్కలేటర్, ప్లాట్‌ఫారాల ఉపరితల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అంతే కాకుండా అదనపు కప్పులు ఏర్పాటు, టాయిలెట్ల మెరుగుదల, కొత్త టాయిలెట్ బ్లాకులు (దివ్యాంగులకు అనుకూలంగా), గ్రీనరీ పెంపకం, ట్రాఫిక్ నిర్వహణ కోసం ప్రాంగణంలో మార్పులు, స్థానిక కళలు, సంస్కృతి ప్రతిబింబించే చిత్రాలు వంటి వర్క్ వేగంగా జరుగుతుంది. స్పష్టమైన కోచ్ , రైలు సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. కొత్త పాంబన్ బ్రిడ్జి మీదుగా " సగటున రోజూ 8020 మంది ప్రయాణికులు భద్రాచలం రోడ్ స్టేషన్‌ను నాన్–సబర్బన్ గ్రేడ్–4 (ఔుఉ–4)గా వర్గీకరించారు. సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని ఈ స్టేషన్ నుంచి సగటున రోజూ 8,000 పైచిలుకు ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. వార్షికంగా ఇది సుమారు రూ. 7.61 కోట్ల ఆదాయం పొందుతోంది. ప్రస్తుతం మూడు జతల రైళ్లు ఈ స్టేషన్ నుంచి ప్రారంభమవుతున్నాయి.. మరో రెండు రైళ్లు ఇక్కడ ఆగుతున్నాయి. భవిష్యత్తుకు దోహదం చేసే అభివృద్ధి ఈ అభివృద్ధి కేవలం ప్రయాణ సౌలభ్యం కోసమే కాదు, భద్రాచలం ప్రాంతీయ అభివృద్ధికి కూడా దోహదం చేస్తోంది. కొత్తగా ఏర్పడిన భద్రాచలం రోడ్ – సత్తుపల్లి రైలు మార్గం ద్వారా బొగ్గు రవాణా మరింత వేగవంతమవుతోంది. ఇది సింగరేణి కాలరీస్, దక్షిణ మధ్య రైల్వేల భాగస్వామ్యంతో అభివృద్ధి చేయబడింది. "రైల్వే ప్రయాణీకులకు గుడ్ న్యూస్.. వారి కోసం స్పెషల్" రాబోయే నెలల్లో అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ప్రయాణికులకు మెరుగైన అనుభవం కల్పిస్తూ, ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడేలా భద్రాచలం రోడ్ స్టేషన్ కొత్త రూపాన్ని సంతరించుకుంటోంది.

# మోదీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తాడు : మల్లికార్జున్ ఖర్గే



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తాడని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక ఆర్థికవ్యవస్థ లో ఇప్పుడు గుత్తాధిపత్యం రాజ్యమేలుతోందని, ప్రభుత్వ ఆస్తులన్నింటిని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెడుతున్నారని ఆయన ఆరోపించారు.గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నగరంలో జరిగిన ఏఐసీసీ సమావేశంలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. 'దేశ ఆర్థిక వ్యవస్థలో గుత్తాధిపత్యం రాజ్యమేలుతోంది. ప్రభుత్వ ఆస్తులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయి. ఈ ప్రభుత్వానికి యువతకు ఉద్యోగాలు ఇచ్చే ఉద్దేశం లేదు. కానీ ప్రభుత్వ ఆస్తులను మాత్రం ఒక్కొక్కటిగా మిత్రులకు కట్టబెడుతున్నారు. ఇలాగే కొనసాగితే ఏదో ఒకరోజు ప్రధాని మోదీ, ఆయన ప్రభుత్వం ఈ దేశాన్ని అమ్మేస్తారు. నెహ్రూ నిర్మించిన ప్రభుత్వరంగ ఫ్యాక్టరీలు అన్నింటిని మోదీ అమ్ముతున్నారు' అని ఖర్గే విమర్శించారు. 'దేశం కోసం నువ్వేం చేశావు, మేమేం చేశాం..? భవిష్యత్ తరాలకు నువ్వు ఏం ఇవ్వదల్చుకున్నావు..?' అని అడిగితే మోదీ నోరు మెదపరని, కానీ కాంగ్రెస్ పార్టీని నిందించడానికి మాత్రం ముందుంటారని ఖర్గే మండిపడ్డారు. దేశంలో అన్నింటా ప్రభుత్వ ఆధిపత్యమే కొనసాగుతున్నదని, కేంద్ర ఎన్నికల సంఘం కూడా ప్రభుత్వ నియంత్రణలోనే ఉన్నదని, అందుకే ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

# మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే సిద్ధం చేయండి.. మంత్రి లోకేశ్ ఆదేశం




అమరావతి, ఏప్రిల్ 9: ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరో గుడ్‌న్యూస్ చెప్పారు. మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి సంబంధించి నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు ప్రారంభమైనాయి. తాజాగా విద్యాశాఖలో సంస్కరణలు, మెగా డీఎస్సీ, పది, ఇంటర్మీడియట్ ఫలితాలు, డ్యాష్ బోర్డు రూపకల్పనపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. న్యాయపరమైన చిక్కులు లేకుండా సాధ్యమైనంత త్వరగా మెగా డీఎస్సీ ప్రకటనకు ఏర్పాట్లు చేయాలన్నారు. పది, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల విడుదలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. టెన్త్, ఇంటర్ ఫలితాలను ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తెచ్చిన 'మనమిత్ర' యాప్ ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జీఓ–117కు ప్రత్యామ్నాయ జీఓను సాధ్యమైనంత త్వరగా సిద్ధం చేయాలన్నారు. పాఠశాలలు తెరిచేనాటికే పాఠ్యపుస్తకాలు సిద్ధం చేయాలన్నారు.ఇప్పటికే 48 శాతం పుస్తకాల ముద్రణ పూర్తైనట్లు అధికారులు మంత్రికి తెలిపారు. అలాగే టీచర్ల బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అమరావతిలో కేంద్రీయ గ్రంథాలయం, శిక్షణ అకాడమీ, మ్యూజియం నిర్మాణాలకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేసవి సెలవులో కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లోని టీచర్ల బదిలీలను పూర్తి చేసేందుకు మంత్రి లోకేష్ అనుమతి తెలిపారు.

# రాగల 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమలో ఉరుములతో వర్షాలు

అమరావతి, ఏప్రిల్ 9: పశ్చిమ మధ్య దానికి ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో ఈరోజు ఉదయం 08.30 గంటల సమయానికి అదే ప్రాంతంలో అల్పపీడనం కొనసాగుతోంది. సంబంధిత ఉపరితల ఆవర్తనం మధ్య ట్రోపోస్పిరిక్ ఆవరణము వరకు విస్తరించి ఉంది. ఇది వచ్చే 12 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో దాదాపు ఉత్తరం వైపుకు కదిలే అవకాశం ఉంది. ఆ తర్వాత, ఇది ఉత్తర–ఈశాన్య దిశగా పునరావృతమై తదుపరి 24 గంటల్లో మధ్య బంగాళాఖాతం మీదుగా క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది.ఉపరితల ద్రోణి పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంపై ఉన్న ఉపరితల ఆవర్తనం నుండి దక్షిణ తమిళనాడు వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉంది. మధ్య మహారాష్ట్ర నుండి దక్షిణ అంతర్గత కర్ణాటక వరకు ఉత్తర అంతర్గత కర్ణాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉపరితల ద్రోణి తక్కువగా గుర్తించబడినది.తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుముల తో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 –50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 –50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు బలమైన ఈదురు గాలులు గంటకు 40 –50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు బలమైన ఈదురు గాలులు గంటకు 30–40 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది.

# సంపాదకీయం

గురువారం 10-04-2025

## ప్రమాదంలో ఆరోగ్యం....

అపోలో హాస్పిటల్స్ దేశవ్యాప్తంగా 25 లక్షల మందికి నిర్వహించిన ఆరోగ్య పరీక్షల ఆధారంగా 'హెల్త్ ఆఫ్ ద నేషన్ 2025' నివేదిక రూపొందించింది. ఎలాంటి లక్షణాలు లేకుండా ఆరోగ్య సమస్యలు తలెత్తున్నాయని పేర్కొంది. లక్షణాలు లేనప్పటికీ 26% మందికి హైబీపీ, 23% మంది మధుమేహంతో బాధపడుతున్నారు.అపోలో హాస్పిటల్స్ దేశవ్యాప్తంగా 25 లక్షల మందికి పైగా నిర్వహించిన ఆరోగ్య పరీక్షల ఆధారంగా 'హెల్త్ ఆఫ్ ద నేషన్ 2025 నివేదికను రూపొందించింది. ఈ నివేదిక ఆధారంగా 'ఆరోగ్యా?న్ని మీ ప్రాధాన్యతగా మలుచుకోండి' అనే స్పష్టమైన సందేశం ఇచ్చింది. అపోలో నివేదిక ప్రకారం చాలా మందిలో ఎలాంటి లక్షణాలు కనిపించనప్పటికీ దీర్ఘకాలిక అనారోగ్య స్థితిని కలిగి ఉంటున్నారని పేర్కొంది. ఎలాంటి లక్షణాలు లేకున్నప్పటికీ 26 % మంది హైపర్‌టెన్షన్ కలిగి ఉంటే, 23% మంది మధుమేహం కలిగి ఉన్నారని గుర్తించింది.ఒకప్పుడు మద్యం తాగే వారికి మాత్రమే వచ్చే ఫ్యాటీ లివర్ ఇప్పుడు ఊబకాయం, మధుమేహం, రక్తపోటుతో ముడిపడిన ఆరోగ్య సమస్యగా మారింది. 257,199 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా... ఆశ్చర్యకరంగా 65% మందికి ఫ్యాటీ లివర్ వ్యాధి ఉన్నట్లు గుర్తించారు. కాగా వారిలో 85% మంది మద్యం సేవించనివారు కావడం గమనార్హం. సగానికి పైగా సాధారణ రక్త పరీక్షలు –అంటే సంప్రదాయ రోగ నిర్ధారణ పరీక్షలు మాత్రమే సమగ్ర వ్యాధి నిర్ధారణకు సరిపోవు.హెచ్‌ఓఎన్ నివేదిక 2025 ప్రకారం మెనోపాజ్ తర్వాత మహిళలకు ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. మెనోపాజ్ కు ముందు మధుమేహం 14% మందిలో కనిపిస్తే ఆ తరువాత కాలంలో 40%కి పెరుగుతున్నాయి. ఊబకాయం కేసులు 76% నుండి 86%కి పెరిగాయి. ఫ్యాటీ లివర్ ప్రాబల్యం 54% నుండి 70%కి పెరిగింది. ఈ మార్పులు మహిళల దీర్ఘకాలిక ఆరోగ్యంపై హార్మోన్ల మార్పులు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని నివేదిక పేర్కొంది. మెనోపాజ్ కు చేరుకుంటున్న మహిళలకు చురుకైన, వ్యక్తిగత ఆరోగ్య ప్రణాళిక పాటించాలని ఈ నివేదిక చెబుతోంది.విద్యార్థులలో ఊబకాయం వేగంగా పెరుగుతోంది. ఇది దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. ఈ నివేదిక ప్రకారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులలో 8% మంది ఇప్పటికే అధిక బరువు లేదా ఊబకాయంతో ఉన్నారు. ఇది ప్రారంభ సూచిక మాత్రమే. కౌమారదశలో ఊబకాయ గణనీయంగా పెరుగుతుంది. ఈ సమస్య కళాశాల విద్యార్థులలో 28% కనిపిస్తోంది. జీవనశైలి, ఆహార మార్పుల ప్రభావాన్ని ఇది తెలియజేస్తుంది. అదనంగా, కళాశాల విద్యార్థులలో 19% మంది ప్రీ–హైపర్‌టెన్సివ్‌గా ఉన్నట్లు కనుగొన్నారు. గతంలో గుర్తించిన దానికంటే చాలా ముందుగానే నాన్–కమ్యూనికబుల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయి.అపోలో హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ ప్రీత రెడ్డి మాట్లాడుతూ, "హెల్త్ ఆఫ్ ది నేషన్ 2025 నివేదిక మనం పరిష్కరించాల్సిన కీలకమైన సమస్యలను, ముఖ్యంగా మహిళల ఆరోగ్యం, బాల్య ఊబకాయానికి సంబంధించిన సమస్యలను వెల్లడిస్తుంది. మెనోపాజ్ తర్వాత జీవక్రియ ప్రమాదాల పెరుగుదల మనకు సాధారణ ఆరోగ్య పరీక్షల కంటే మరింత ఎక్కువ అవసరమనే దానికి స్పష్టమైన సూచిక. మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోంది. మహిళలకు వారి ఆరోగ్య ప్రయాణంలోని ప్రతి దశలోనూ మద్దతును అందిస్తున్నాము. పిల్లలలో పెరుగుతున్న ఊబకాయం, ప్రీ–హైపర్‌టెన్షన్ రేట్లను కూడా ఈ నివేదిక నొక్కి చెబుతుంది. ఇది చాలా ఆందోళన కలిగిస్తుంది. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కాదు, త్వరగా చర్య తీసుకోవాల్సిన సంకేతాలు. ఒక మార్గదర్శక సంస్థగా, దేశవ్యాప్తంగా వ్యక్తుల జీవితాల్లో, సామాజిక పరంగా మార్పు తీసుకురావాలని అపోలో నిశ్చయించుకుంది" అని అన్నారు.రక్తపోటు నిశ్శబ్దమైనదే కానీ నిత్య ప్రమాదంగా మారుతోంది. 2024లో సుమారు 4,50,000 మంది వ్యక్తులను పరీక్షించగా, వారిలో 26% మంది అధిక రక్తపోటుతో బాధపడుతున్నారని, ఎటువంటి లక్షణాలు లేకుండా ఉన్నారని అపోలో నివేదిక తేలింది. భారతదేశంలో హృదయ సంబంధిత వ్యాధుల భారానికి అధిక రక్తపోటు కీలక తోడ్పాటుదారునిగా నిలుస్తుంది. దీనికి సరైన చికిత్స అందడంలేదు. రక్తపోటుపై మరింత అవగాహన కల్పించాలని ఈ నివేదిక కోరుతుంది. బీపీ ఆరోగ్య సంరక్షణ ప్రక్రియలో ఒక సాధారణ భాగంగా చేయాలని పేర్కొంది.ఎలాంటి లక్షణాలు లేకుండా కరోనరీ కాల్షియం స్కోరింగ్ చేయించుకున్న వ్యక్తులలో 46% మందికి రక్త నాళాలలో కాల్షియం పేరుకుపోవటం కనిపించింది, అది అథెరోస్క్లెరోసిస్ తొలి సంకేతం. వీరిలో 25% మందికి అబ్స్ట్రక్టివ్ కరోనరీ ఆర్టరీ వ్యాధి ఉంది. ఆందోళనకరమైన అంశమేమిటంటే, రక్త నాళాలలో కాల్షియం అధికంగా ఉన్నవారిలో 2.5% మంది 40 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు. ముందస్తుగా ప్రమాదాన్ని గుర్తించడానికి కాల్షియం స్కోరింగ్, సీటీ యాంజియోగ్రఫీ వంటి అధునాతన ఇమేజింగ్ పద్ధతుల ప్రాముఖ్యతను ఈ గణాంకాలు మరింతగా వెల్లడిస్తున్నాయి. ప్రతి నలుగురిలో ఒకరికి గుండె సమస్యలు ఉన్నట్లు గుర్తించింది.భారతదేశ ప్రజారోగ్యంలో మానసిక ఆరోగ్యం చాలా కాలంగా చర్చనీయాంశంగా ఉంది. డేటా దీనిపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకతను తెలియ జేస్తుంది. ఖఊఖ–9 స్కేల్ ఉపయోగించి డిప్రెషన్ కోసం పరీక్షించిన 47,424 మంది వ్యక్తులలో, 7% మంది మహిళలు, 5% మంది పురుషులు క్లినికల్ గా డిప్రెషన్ సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ భారం మధ్య వయస్కులలో (40?55) గరిష్ట స్థాయిలో కనిపించింది. ఈ గణాంకాలు పెరుగుతున్న సమస్యను మాత్రమే కాకుండా, ముందస్తు జోక్యానికి ఆటంకం లోతైన సామాజిక అపోహలను కూడా వెల్లడిస్తున్నాయి.

## రాత్రి పెట్రోలింగ్, గస్తీ ని పటిష్టం చేసిన పోలీసులు



-- విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 09 – సబ్ డివిజన్ లలో సంబంధిత పోలీసు అదికారులతో పాటు జిల్లా మొత్తానికి ఒక డిఎస్పీ స్థాయి అధికారులు రాత్రి గస్తీ ని పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు నైట్ బీట్ లలో తిరిగే పోలీసు అదికారులకు మరియు సిబ్బందికి కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. రాత్రి వేళలో అనవసరంగా తిరిగే వారిపై దృషి ఉంచాలని,బీట్ లలో సిబ్బంది వారి స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై,అనుమానితులపై నిఘా ఉంచాలని, నైట్ బీట్ సిబ్బంది ప్రతి ఒక్కరు తప్పనిసరిగా లాఠీని కల్గిఉండాలని తెలియజేశారు. అనుమానితుల వేలిముద్రలు తీసుకోవాలని, ప్రజల కోసం నంద్యాల పోలీసులు ఉన్నారనే భద్రత భావాన్ని ప్రజల్లో పెంపోదించేందుకు కృషి చెయ్యాలి.రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు ,గొడవలు జరగకుండా, కారణం లేకుండా రాత్రి వేళ తిరిగే ఆకతాయిల పై, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చర్యలు తీసుకోవాలని ,రాత్రి వేళల్లో తిరిగే అనుమానస్పద వ్యక్తులను విచారిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చెయ్యాలని, పోలీసు అదికారులు స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై,అనుమానితుల వివరాలు వారి అడ్రస్ ఫోన్ నంబర్స్ తో సహ బీట్ బుక్ లలో పొందుపరచాలని తెలయజేశారు. అర్ధరాత్రి తర్వాత జిల్లా సరిహద్దుల నుండి జిల్లాలోకి ప్రవేశించే హెవీ వెహికల్ డ్రైవర్లకు తరచూ 'స్టాప్ అండ్ వాష్ ' కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహిస్తున్నారు. ( వాహనాలు ఆపి డ్రైవర్లు నీటితో ముఖం కడుక్కునేలా చేస్తారు). తగిన విశ్రాంతి లేకుండా డ్రైవర్లు వాహనాలు నడుపుతుండడంతో నిద్రమత్తులో అధిక ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని స్టాప్ అండ్ వాష్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. జిల్లాలోని రద్దీ , ప్రధాన మైన , ముఖ్యమైన, సమస్యాత్మక మైన ప్రాంతాలలో పోలీసు అధికారులు నేర నివారణే లక్ష్యంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసి గట్టి నిఘా ను ఏర్పాటు చేస్తున్నారు.

## కామారెడ్డి లో మరోసారి బట్ట బయలైన కల్తీకల్లు బాగోతం

కామారెడ్డి,ఏప్రిల్ 9, (న్యూస్ పల్స్)కామారెడ్డి జిల్లాలో మరోసారి కల్తీకల్లు కలకలం రేపింది. గాంధారి మండలం గౌరారంలో కల్తీకల్లు తాగి 30 మంది అస్వస్థకు గుర య్యారు. అందులో ఆరుగు రి పరిస్థితి సీరియస్‌గా ఉంది. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.కామారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ ఐసీయూ లో ఆరుగురు బాధితులు చికిత్స పొందుతున్నారు. గౌరారం లోని కల్లు దుకా ణంలో కల్లు తాగిన వారు వింతగా ప్రవర్తిస్తున్నారు. కుస్తీ పోటీల సందర్భంగా గౌరారం గ్రామానికి చెందిన గ్రామస్తులు కల్లు తాగారు. కల్లు దుకాణం పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.మంగళవారం కూడా కామారెడ్డి జిల్లాలో కల్తీకల్లు కలకలం రేపిన విషయం తెలిసిందే. నస్రుల్లాబాద్ మండలం దుర్కి గ్రామం లోని ఓ కల్లు దుకాణంలో కల్తీకల్లు తాగిన 22 మంది వింతగా ప్రవర్తించారు. అందరూ పిచ్చి పిచ్చిగా ప్రవర్తిస్తుండటంతో కుటుంబ సభ్యులు బాన్సువాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు.బాధితుల్లో నస్రుల్లాబాద్ మండలంలోని అంకోల్, సంగెం, హాజీపూర్, దుర్కి గ్రామాలకు చెందిన వారు ఉన్నారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో, నిజామాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. కల్తీ కల్లు కేసు ఘటన వెలుగు చూడటంతో ఎక్సైజ్ అధికారులు కేసు నమోదు చేశారు.

## నేను లేనప్పుడు ఇల్లు ధ్వంసం చేసారు

### మంచు మనోజ్





రంగారెడ్డి ఏప్రిల్ 9, (న్యూస్ పల్స్)ఏప్రిల్ 1న పాప పుట్టినరోజు కోసం జైపూర్ వెళ్ళాను.. అదేరోజు నా ఇంట్లో విధ్వంసం చేశారు. ఈ గొడవలను కావాలనే ఫ్యామిలీ గొడవగా మార్చి పిచ్చొల్లను చేస్తున్నారని నటుడు మంచి మనోజ్ అన్నారు. మాది ఆస్తి గొడవ కాదు. స్టూడెంట్ విషయాల్లో స్టార్ట్ అయిన గొడవ ఇది. తన ఇంట్లో జరిగిన బీభత్సంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే మీరు ఇక్కడ ఉండడం లేదు కదా నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారు.. ఇప్పటివరకు మూడు ఎఫ్ఐఆర్లు అయినా ఒక్క ఛార్జ్ షీట్ ఫైల్ చేయలేదు పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్. అన్ని ఆధారాలు ఉన్నా కూడా చార్జ్ షీట్ ఫైల్ చేయలేదని అన్నారు.నేను ఊర్లో ఉన్నప్పుడు నన్ను ఏమీ చేయడం చేతగాక ఊరు దాటిన వెంటనే విష్ణు ప్లానింగ్ తో ఇల్లు ధ్వంసం చేశాడు. రాచకొండ కమిషనర్ బైండోవర్ ను కూడా మంచు విష్ణు క్రాస్ చేశారు. మనోజ్ తప్పు అని చెప్పడానికి విష్ణు దగ్గర ఒక్క ఆధారం చూపండి. నా ఇల్లు ధ్వంసం చేశారు, నా కార్లు రోడ్డు మీదకు తీసుకుని వచ్చి వదిలారు. ఫిర్యాదు చేస్తే పోలీసులు కేసు నమోదు చేయడం లేదు. కన్నప్ప పోటీగా భైరవ సినిమా రిలీజ్ చేస్తున్న అని నాపై కోపం. కూర్చుని మాట్లాడతాం అని అడుగుతున్న.. విష్ణు ముందుకు రావడం లేదు. హైకోర్టు నుండి జల్పల్లి నివాసంలో ఉండటానికి నాకు ఆదేశాలు ఉన్నాయి. కోర్టును తప్పుదోవ పట్టించి కింది కోర్టులో తప్పుడు ఉత్తర్వులు తీసుకుని వచ్చారు. తిరిగి నేను కోర్టును ఆశ్రయించడంతో కిందికోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేసింది . జలపల్లి ఇంట్లోకి వెళ్లడానికి నాకు అన్ని అనుమతులు ఉన్న పోలీసులు నన్ను వెళ్ళనివ్వడం లేదు. నా కుటుంబం నుండి ఒక రూపాయి తీసుకోలేదు. విష్ణు కెరియర్ కోసం అమ్మాయి గెటప్ వేసాను. నా ఇంట్లో పెట్స్ ఉన్నాయి కాళ్ళు పట్టుకుంటా అన్న కూడా పోలీసుల కనికరించలేదు. సీఎం డిప్యూటీ సీఎంలను అడుగుతున్నా నాకు న్యాయం చేయమని . పహాడీ షరీఫ్ పోలీసులు నన్ను ఇంట్లోకి ఎందుకు అనుమతించడం లేదో రాతపూర్వకంగా ఇస్తే కోర్టుకు చెప్పుకుంటా. నా జుట్టు విష్ణు చేతికి వెళ్ళాలి అన్నది అతని లక్ష్యం. క్యాంపస్ లో జరుగుతున్న అక్రమాలు విష్ణు దొంగతనాల గురించి ప్రశ్నించినందుకు నాపై కోపం. నేను కర్మ సిద్ధాంతం నమ్ముతాను.. నన్ను ఇబ్బంది పెట్టిన వాళ్ళు కర్మ అనుభవిస్తారని అన్నారు.

## దుబ్బాక గురుకుల పాఠశాలను పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట ఏప్రిల్ 9, దుబ్బాక లోని హబ్సిపూర్ మహాత్మ జ్యోతి బా పూలేతెలంగాణ బిసి సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలనుజిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సందర్శించారు. ఈ గురుకులంలో 391 మంది విద్యార్థులు ఉంటున్నారని డార్మెంటరీ గదులు మరుగుదొడ్లు రిపేర్లు, కిటికీలు తలుపులు రిపేర్లు మరియు డైనింగ్ హాల్ కావాలని ప్రిన్సిపల్ భూపాల్ రెడ్డి కలెక్టర్ కు తెలిపారు.వంట గదిలో వండిన అన్నం కూరలను పరిశీలించి రుచి చూసి కూరల్లో ఉప్పు సరి సమానంగా వేయాలని, తాజా కూరగాయలు వాడాలని, వంటగది పరిసర ప్రాంతాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచేలా చూసుకోవాలని, కొత్త డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని వంట సిబ్బందికి తెలిపారు. స్టోర్ గదిని పరిశీలించి పసుపు, కారం, నూనె ఇతరత్రా వస్తువులు నాణ్యత పరమైన మాత్రమే వాడాలని కాలం చెల్లిన సరుకులు వాడకూడదని ఎల్లప్పుడూ స్టాక్ రిజిస్టర్ మెయింటైన్ చేయాలని తెలిపారు. మరుగుదొడ్లను పరిశీలించి ఎల్లప్పుడూ రన్నింగ్ వాటర్ వచ్చే విధంగా మరియు బ్లీచింగ్ చేయాలని తెలిపారు. 8వ తరగదిలలోకి వెళ్లి పిల్లలతో అప్యాయంగా పలకరించారు. , మైదానంలో కూర్చొని తినే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ డబ్ల్యూ ఐ డి సి ఏఈ వచ్చి మీకు కావాల్సిన అన్ని పనుల్లో వారికి తెలిపి ఎస్టిమేట్ సిద్ధం చేస్తాడని ప్రాధాన్యత ప్రకారం అన్ని సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.


## ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయండి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 9, (న్యూస్ పల్స్) యాసంగి ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.బుధవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, సహకార, వ్యవసాయ, డిఆర్డీఏ, తూనికలు కొలతలు, కార్మిక శాఖల అధికారులతో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఏసిఎస్, ఐకెపికి కేటాయించిన అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించాలని సూచించారు.ఏ గ్రేడ్ రకానికి 2320, బి గ్రేడ్ రకానికి 2300 మద్దతు ధర ప్రకటించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 50 శాతం కొనుగోలు కేంద్రాలు మహిళా సమాఖ్యలకు కేటాయించాలని తెలిపారు. ఎంపిక చేసిన గ్రామ సమాఖ్యలకు ధాన్యం కొనుగోలుపై అవగాహన కల్పనకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయాల్లో పాటించాల్సిన నియమ, నిబంధనల యొక్క బ్యానర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతులకు నగదు చెల్లింపు కొరకు కొనుగోలు వివరాలు ఎప్పటి కపుడు ట్యాబ్‌లలో నమోదులు చేయాలని కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో నీడ కొరకు షామియానా, తాగునీరు, ప్యాడి క్లీనర్, మాయిశ్చర్స్, తూకపు యంత్రాలు, టార్పాలిన్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ శాఖ అధికారిని ఆదేశించారు. సన్నరకం, దొడ్డు రకం విడి విడిగా కొనుగోలు చేయాలని, గుర్తించడానికి వీలుగా మార్కింగ్ చేయాలని సూచించారు. సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లింపు ఉంటుందని తెలిపారు. అన్ని కేంద్రాల వివరాలు యాప్ లో రిజిస్టర్ చేయాలన్నారు. ధాన్యం వచ్చిన సెంటర్లలో ఏఈఓలచే టోకెన్ తీసుకొని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు వచ్చినా తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాములు, డిఆర్డీఓ నరేష్, వ్యవసాయ అధికారి వీరు నాయక్, జిల్లా సహకార అధికారి వాలియా నాయక్, మార్కెటింగ్ ఎడి కనక శేఖర్, తూనికలు కొలతలు శాఖ అధికారి శ్రీలత, సహాయ కార్మిక శాఖ అధికారి వినోదా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను కేసీఆర్ నిలబెట్టారు.. రేవంత్ రెడ్డి పడగొట్టారు : హరీశ్‌రావు

సంగారెడ్డి : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలబెడితే.. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను పడగొట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి పాదయాత్ర అనంతరం సిద్ధి వినాయక దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర జీఎస్టీ ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది. కేసీఆర్ ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం 12 శాతం జీఎస్టీ వృద్ధిరేటు ఉండేది. దేశ జీఎస్టీ కంటే సగానికి తెలంగాణ జిఎస్టి వృద్ధిరేటు పడిపోయింది. దేశం 10 శాతం జీఎస్టీ వృద్ధిరేటు సాధిస్తే తెలంగాణ కేవలం 5 శాతం మాత్రమే వృద్ధిరేటు సాధించింది. కేసీఆర్ ఉన్నప్పుడు దేశ జిఎస్టి వృద్ధి రేటు కంటే ఎప్పుడూ ఎక్కువగానే ఉన్నాం తప్ప తక్కువగా లేం అని హరీశ్‌రావు గుర్తు చేశారు.కేసీఆర్ చెట్లు పెడితే రేవంత్ రెడ్డి వాటిని నరుకుతున్నాడు. మొన్న అగ్రికల్చర్ యూనివర్సిటీలో 100 ఎకరాల భూమి తీసుకొని అక్కడ చెట్లని నరికేసిండు. నిన్న హెచ్ సీయు భూముల్లో 400 ఎకరాల అడవుల్లోనూ నరికి మూగజీవుల పాపం కట్టుకున్నాడు.ఏం పాపం చేశాయని మూగజీవాల ఉసురు పోసుకుంటున్నావు రేవంత్ రెడ్డి. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూలగొట్టాడు రేవంత్ రెడ్డి. ఒక చిన్న పిల్ల వాళ్ళ నాన్న కొనిచ్చిన వాటర్ బాటిల్ తీసుకొని వస్తాను అన్నా వినకుండా ఇల్లును కూలగొట్టారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.జీవో 58,59 కింద ఇదే పటాన్‌చెరు నియోజకవర్గంలో వేల మంది పేదలకు పట్టాలు పంపిణీ చేశాం. ఈరోజు రేవంత్ రెడ్డి వచ్చాక 58, 59 జీవో బంద్ పెట్టిండు.



పైసలు కట్టినోళ్లకు కూడా పట్టాలు ఇవ్వడం లేదు. రైతుబంధు కేసీఆర్ 10,000 ఇస్తుండు నేనొస్తె 15,000 ఇస్తానన్నాడు. కొండ నాలుకకు మందు ఇస్తే ఉన్న నాలుక పోయినట్టు అయింది. 15,000 కాదు కదా కేసీఆర్ ఇచ్చిన 10,000కి కూడా ఇప్పుడు దిక్కులేదు. వానకాలం రైతుబంధు, యాసంగి రైతుబంధు 40 పైసలు మందమేసి 60 పైసలు ఎగ్గొట్టిండు. వానకాలం రైతుబంధు మండిపడ్డారు.రుణమాఫీ అసలు ఇయ్యాల్సింది 49 వేల కోట్లు, అసెంబ్లీలో చెప్పింది 31 వేల కోట్లు, ఇచ్చింది 15, 16 వేల కోట్లు కూడా లేదు.వానకాలం యాసంగికి ఎగ్గొట్టిన రైతుబంధు డబ్బులు 14,000 కోట్లు రుణమాఫీకి పెట్టిండు. 50 శాతం రుణమాఫీ కూడా కాలేదు, రైతుబంధు రాలే, 4000 పెన్షన్ రాలే, అక్కచెల్లెళ్లకు మహాలక్ష్మి పెన్షన్ రాలే. కేసీఆర్ ఎన్నికల హామీ ఇవ్వకపోయినా 13 లక్షల పేదింటి ఆడపిల్లల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారు. ఇప్పుడు పెళ్లయి పిల్లలు పుట్టినా కళ్యాణ లక్ష్మి చెక్కు లేదు తులం బంగారం పూసే లేదు అని హరీశ్‌రావు విమర్శించారు.

# దుర్గ గుడి భూముల లీజు పొడిగింపు వివాదం



విజయవాడ, ఏప్రిల్ 9, విజయవాడలో దుర్గ గుడి భూముల లీజు వ్యవహారంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. నగరంలో ప్రధాన ప్రాంతంలో ఉన్న దాదాపు ఆరు ఎకరాల భూమి లీజు గడువు ముగియడంతో దానిని మరోమారు పొడిగించాలని లీజుదారుల నుంచి దేవాదాయ శాఖకు ప్రతిపాదనలు అందాయి. అందులో విద్యా సంస్థను నిర్వహిస్తుండటంతో మరో 50ఏళ్లకు పొడిగించాలని లీజుదారులు అభ్యర్థించారు. యాభై ఏళ్లుగా నామమాత్రపు ధరతో ఉన్న దుర్గగుడి భూముల లీజును మరోసారి పొడిగించే ప్రతిపాదనకు దేవాదాయ శాఖ అభ్యంతం తెలిపింది. యాభై ఏళ్ల తర్వాత ఏమి జరుగుతుందో తెలియనందున ఆలయ భూముల్ని సమగ్రంగా సర్వే చేసి వాటిని శాశ్వతంగగా డిజిటల్ రూపంలో భద్రపరిచిన తర్వాత లీజు ప్రక్రియపై ముందుకు వెళ్లాలని ఆ శాఖ కార్యదర్శి కమిషనర్‌ను ఆదేశించారు. ఈ క్రమంలో దుర్గామల్లేశ్వర దేవస్థానం నుంచి పటమట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు పరిధిలో 5.90ఎకరాల భూమిని లీజుకు తీసుకున్న సిద్ధార్థ అకాడమీ పేరిట లీజు పొడిగించాలని కొందరు అధికారులు, దేవాదాయ శాఖ అధికారులకు మౌఖికంగా సూచించారు. దీంతో లీజు ప్రతిపాదనల్ని దేవాదాయ శాఖ ఎస్టేట్స్, లీగల్ విభాగం క్షుణ్ణంగా అధ్యయనం చేసి చట్ట ప్రకారం సాధ్యం కాదని తేల్చేశారు. యాబై ఏళ్లకు లీజును పొడిగిస్తే అప్పటికి 100ఏళ్లు పూర్తై యాజమాన్య హక్కుల్ని దేవస్థానం కోల్పోతుందని, భూమికి శాశ్వత యజమానులుగా లీజుదారులు అవుతారని అభ్యంతరం అధికారులు అభ్యంతరం తెలిపారు. దీంతో లీజు గడువును తగ్గించి పొడిగించాలనే సూచనలు అందాయి. ఇప్పటికే 50ఏళ్లుగా లీజు కొనసాగుతుండటంతో లీజు పొడిగించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. కొత్తగా మరోసారి లీజుకు తీసుకోవాల్సిందేనని కొత్త చట్టం ప్రకారమే లీజులు పొందాలని వివరణ ఇచ్చారు. ఈ క్రమంలో దుర్గగుడి భూముల లీజు వ్యవహారాన్ని కొలిక్కి తెచ్చే బాధ్యత ఇంఛార్జి హోదాలో ఉన్న ఉన్నతాధికారి భుజాలకు ఎత్తుకున్నారు. పెద్దసార్ ఆదేశించారంటూ అధికారులపై ఒత్తిడి చేయడంతో లిఖిత పూర్వకంగా వివరణలు, ప్రతిపాదనలు ఇస్తే తప్ప తాము ముందుకు వెళ్లలేమని ఆ శాఖ అధికారులు తేల్చేశారు. దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతం అవుతుండటంతో దేవాదాయ శాఖ చట్టానికి కొన్నేళ్ల క్రితం మార్పులు చేశారు. పాత చట్టంలో లీజుల పొడిగింపుకు అవకాశం ఉన్నా కొత్త చట్టంలో లీజు పొడిగింపు క్లాజ్ లేదని దేవాదాయ శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే 50ఏళ్లుగా లీజులో ఉన్న భూముల్ని మరోసారి పొడిగించడం ప్రస్తుత చట్టం ప్రకారం సాధ్యం కాదని, అలా చేయాలంటే క్యాబినెట్ స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సిందేనని చెబుతున్నారు. దేవాదాయ శాఖ భూమి లీజు వ్యవహారంపై ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటే భవిష్యత్తులో తలెత్తే న్యాయవివాదాలకు అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని భయపడుతున్నారు. ఈ క్రమంలో భూముల లీజు పొడిగించాలని ఒత్తిడి చేస్తోన్న అధికారినే ఏ నిబంధన ప్రకారం భూముల లీజు పొడిగించాలో ప్రతిపాదనలు పంపాలని దేవాదాయ శాఖ అధికారులు సూచించారు. వ్యవసాయేతర భూమిగా వినియోగంలో ఉన్న భూమి విలువను ఎలా నిర్ణయిస్తారో కూడా స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. ప్రస్తుతం ఎకరాకు లక్షన్నర లీజుగా చెల్లిస్తుండగా 10శాతం పెంపుదలతో లక్షా 65వేలుగా లీజు ధరను ప్రతిపాదించడంపై కూడా దేవాదాయశాఖ అభ్యంతరం చెబుతోంది. చట్టంలో లీజు పొడిగింపు అవకాశం లేనపుడు బహిరంగంగా జరిగే ప్రక్రియలోనే భూమి ధరను ఖరారు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం అందులో విద్యా సంస్థలు కొనసాగుతుండటంతో బహిరంగ వేలాన్ని మినహాయించినా అద్దె ధరను మాత్రం మార్కెట్ ధరలకు అనుగుణంగా ఖరారు చేయాల్సి ఉంటుందని చెబుతున్నారు. దేవాదాయ శాఖలో ఇన్‌ఛార్జి హోదాలో బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారి లీజు వ్యవహారంలో లిఖిత పూర్వకంగా ప్రతిపాదనలు చేయకుండా ముందుకు వెళ్లలేమని ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి. మౌఖిక ఆదేశాలను పాటిస్తే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు తాము బాధ్యత వహించాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో గతంలో కానూరు గ్రామ పంచాయితీ పరిధిలో సర్వే నంబర్ 282లో ఉన్న 12.39 ఎకరాల భూమిని యాభై ఏళ్లకు లీజుకు ఇవ్వాలని సిద్ధార్థ అకాడమీ 1997 నవంబర్ 25న కోరగా అప్పట్లో దేవాదాయ శాఖ లేవనెత్తిన అభ్యంతరాలను గుర్తు చేస్తున్నారు. దుర్గ గుడి భూముల లీజు వ్యవహారంలో మార్కెట్ ధరలకు అనుగుణంగా లేకపోతే నష్టపోవాల్సి వస్తుందని చెబుతున్నారు. 1975-76 భూమిని లీజుకు ఇచ్చినపుడు మొదటి ఆరేళ్లు రూ.6వేల రుపాయలకు లీజుకు ఇచ్చారని తర్వాతి పదేళ్లకు రూ.7వేలు, తర్వాత పదేళ్లు 8వేలు, ఆ తర్వాత పదేళ్లు 9వేలు, ఆ తర్వాత పదేళ్లు 10వేలు, ఆ తర్వాత ఏడాదికి రూ.11వేల అద్దె చెల్లించేలా యాభై ఏళ్లకు లీజుకు ఇచ్చినట్టు పేర్కొన్నారు. ప్రస్తుతం సిద్ధార్థ అకాడమీ పేరిట విజయవాడ మొగల్రాజపురంలోని సర్వే నంబర్ 76లో 8.22 ఎకరాలు, పటమట సర్వే నంబర్ 17లో 5.98ఎకరాల భూమి సిద్ధార్థ అకాడమీ పేరిట లీజుకు ఉంది. 2012 నాటికి ఈ భూముల విలువ రూ.176.34కోట్లుగా నిర్ధారించారు. పటమటలో ఉన్న భూమికి గజం రూ.30వేల చొప్పున రూ.86.83కోట్లు, మొగల్రాజపురంలో ఉన్న భూమికి గజం రూ.22,500 చొప్పున రూ.89.51కోట్లుగా ఉంది. ప్రస్తుతం ఈ విలువలు భారీగా పెరిగాయని దేవాదాయ శాఖకు వచ్చే ఆదాయం ఆ స్థాయిలో లేదని దేవాదాయ శాఖ వర్గాలు చెబుతున్నాయి.

# బిగ్ బాస్ లోకి అలేఖ్య చిట్టి పికెల్స్ సిస్టర్స్

రాజమండ్రి ఏప్రిల్ 9, ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది ఎవరైనా ఉన్నారంటే వారు 'అలేఖ్య చిట్టి పికెల్స్' సిస్టర్స్. గత 4 రోజులుగా నెట్టింట వీరిపై ఒకటే ట్రోల్స్, మీమ్స్, క్లారిఫికేషన్ వీడియోస్, అపాలజీ వీడియోస్. చాలాకాలంగా పచ్చళ్ల వ్యాపారం చేస్తూ కస్టమర్లపై బూతులతో విరుచుకుపడడంతో వీరిపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలోనే ప్రముఖ రియాల్టీ షో బిగ్ బాస్‌లో అలేఖ్య చిట్టి, రమ్య సిస్టర్స్‌లో ఒకరికి ఛాన్స్ వస్తుందనే వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. బిగ్ బాస్ సీజన్ 9 త్వరలోనే కొన్ని నెలల్లో ప్రారంభం కానుండగా.. ప్రతి ఏడాది ఆగస్ట్ లేదా సెప్టెంబర్ ఫస్ట్ వీక్‌లో ప్రోగ్రాం స్టార్ట్ అయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో కంటెస్టెంట్స్ ఎంపిక, బిగ్ బాస్ ప్రోగ్రాం నిర్వహణ పనుల్లో టీం ఉంది. సోషల్ మీడియాలో బాగా పాపులర్ అయిన వారికి, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు బిగ్ బాస్ ఎంట్రీ దక్కుతుంది. 'అలేఖ్య చిట్టి పికిల్స్' సిస్టర్స్‌పై మీమ్స్, ట్రోల్స్, వీడియోలు 100 మిలియన్స్‌కు పైగా వీడియోలతో ట్రెండ్ అవుతున్నాయి. దీంతో వీరిలో ఒకరికి ఛాన్స్ దక్కే అవకాశాలున్నాయని నెట్టింట చర్చ సాగుతోంది. అలేఖ్య చిట్టి పికెల్స్' సిస్టర్స్‌లో రీల్స్‌తో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్న రమ్యకే ఆ అవకాశం ఉంటుందని నెటిజన్లు అంటున్నారు. మోడ్రన్ డ్రెస్సుల్లో ఆమె చేసిన రీల్స్ ఎక్కువగా ట్రెండ్ అవుతుండడమే దీనికి కారణమని చెబుతున్నారు. తాజాగా, జియో హాట్ స్టార్‌లో పికిల్స్‌కు సంబంధించి ఓ సీన్ సైతం వీడియో షేర్ చేశారు. ప్రభాస్ ఛత్రపతి సినిమాలో ఓ సీన్‌తో వీడియో విడుదల చేశారు. తాజాగా, బిగ్ బాస్ ఆదిరెడ్డి కూడా తన యూట్యూబ్ ఛానల్‌లో ఈ విషయంపై స్పందించారు. వారిలో ఒకరు బిగ్ బాస్‌కు రావొచ్చనే అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజమండ్రి వేదికగా 'అలేఖ్య చిట్టి పికిల్స్' పేరుతో ముగ్గురు సిస్టర్స్ సుమ కంచర్ల, అలేఖ్య చిట్టి, రమ్య మోక్ష కంచర్ల (రమ్య గోపాలకృష్ణ) సోషల్ మీడియాలో పచ్చళ్ల వ్యాపారం ప్రారంభించారు. వీరిలో రమ్య తన రీల్స్‌తోనూ పాపులర్ అయ్యారు. తమను విమర్శించిన వారిపై అంతేస్థాయిలో సోషల్ మీడియా వేదికగా విమర్శలు సైతం చేశారు. అయితే పచ్చళ్లు ధరలు ఎక్కువగా ఉన్నాయంటూ ప్రశ్నించిన ఓ నెటిజన్‌కు వీరిలో ఓ అమ్మాయి అలేఖ్య అతనిపై బూతులతో విరుచుకుపడింది. ఈ ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఇదే సమయంలో తమను కూడా అలానే తిట్టిందంటూ మరిన్ని ఆడియో లీక్స్ బయటకు వచ్చాయి. దీంతో ముగ్గురు అక్కాచెల్లెళ్లపై ట్రోలింగ్ మొదలైంది. అంత దారుణంగా ఎలా తిడతారంటూ కామెంట్స్ చేశారు. దీంతో అక్క సుమ కంచర్ల తాను తిట్టలేదని.. తనను ట్రోల్ చెయ్యొద్దని వేడుకున్నారు. ఈ అంశంపై వివాదం ముదురుతున్న వేళ అలేఖ్య ఎట్టకేలకు సారీ చెప్పారు. తాను తప్పు చేశానని.. తాను ఎవరినైతే ఇప్పటివరకూ తిట్టానో వాళ్లందర్నీ సారీ అడుగుతున్నట్లు ఓ వీడియో విడుదల చేశారు. దీంతో ఈ వివాదానికి ఎండ్ కార్డ్ పడినట్లే అనిపిస్తున్నప్పటికీ ఇంకా ట్రోలింగ్ మాత్రం కొనసాగుతూనే ఉంది.

# సజ్జల స్థానంలో సతీష్ రెడ్డి

కడప, ఏప్రిల్ 9, వైయస్సార్ కాంగ్రెస్ లో జగన్మోహన్ రెడ్డి విధేయత కలిగిన నేతలు చాలామంది ఉన్నారు. ఆయన చుట్టూ పార్టీకి స్తంభాల వ్యవహరించే నాయకులు ఉన్నారు. అయితే వారిపై 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత అనేక రకాల ఆరోపణలు వచ్చాయి. విమర్శలు వ్యక్తమయ్యాయి. వారి పేరు చెప్పి చాలామంది నేతలు పార్టీకి గుడ్ బై చెప్పారు. అయితే ఆ కీలక నాయకుల్లో ఒకరైన విజయసాయిరెడ్డి సైతం పార్టీ నుంచి బయటికి వెళ్లిపోయారు. జగన్మోహన్ రెడ్డి పార్టీ ఏర్పాటు చేయక ముందు నుంచే ఆయనకు సన్నిహితుడు విజయసాయిరెడ్డి. వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి ఆడిటర్ గా ఉన్న విజయసాయి కాలక్రమంలో జగన్మోహన్ రెడ్డికి అత్యంత నమ్మిన బంటుగా మారిపోయారు. అటువంటి వ్యక్తి పార్టీ నుంచి బయటకు వెళ్లే క్రమంలో అనేక రకాల ఆరోపణలు చేశారు. కోటరీని మార్చుకోకుంటే మాత్రం జగన్మోహన్ రెడ్డికి ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. పరోక్షంగా వైవి సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి ల పై సంచలన ఆరోపణలు చేశారు విజయసాయిరెడ్డి. అయితే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి పార్టీలో కీలక నియామకాలు చేపడుతున్నారు. అందులో భాగంగా సజ్జల రామకృష్ణారెడ్డి బాధ్యతల నుంచి తొలగిస్తుండడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత సజ్జల చుట్టూ వివాదాలు నడిచాయి. చాలామంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్లు సజ్జలపై ఆరోపణలు చేశారు. ఆయన తీరుతోనే పార్టీకి నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. అయినా సరే జగన్మోహన్ రెడ్డి మాత్రం సజ్జల రామకృష్ణారెడ్డికి అవకాశం ఇస్తూనే ఉన్నారు. ఏకంగా ఆయనకు రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా నియమించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకునే బాధ్యతలు అప్పగించారు. ఇటీవల విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యల నేపథ్యంలో సజ్జలను జగన్మోహన్ రెడ్డి మార్పు చేయడం మాత్రం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇప్పటికే సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు భార్గవరెడ్డిని సోషల్ మీడియా ఇన్చార్జి పదవి నుంచి తొలగించారు. ఇప్పుడు సజ్జల రామకృష్ణారెడ్డికి సైతం రాష్ట్ర సమన్వయకర్త పదవి నుంచి తొలగించారు. దీంతో జగన్మోహన్ రెడ్డికి తత్వం బోధపడినట్లు అయింది. మరోవైపు సజ్జల రామకృష్ణారెడ్డి ఖాళీ చేసిన రాష్ట్ర సమన్వయకర్త పదవిని తన సొంత నేతకు అప్పగించుకోవాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. 2024 ఎన్నికలకు ముందు టిడిపి నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సతీష్ రెడ్డికి ఇవ్వాలని ఒక నిర్ణయానికి వచ్చారు. సతీష్ రెడ్డి సుదీర్ఘకాలం వైయస్సార్ కుటుంబం పై పోటీ చేస్తూ వచ్చారు. ముందుగా రాజశేఖరరెడ్డి, తరువాత జగన్మోహన్ రెడ్డి లపై పోటీ చేస్తూ వచ్చిన ఆయనకు 2024 ఎన్నికల్లో టికెట్ నిరాకరించారు చంద్రబాబు. ఆ ఎన్నికల్లో బీటెక్ రవికి అవకాశం కల్పించడంతో బయటకు వచ్చేసారు సతీష్ రెడ్డి. అయితే పార్టీ ఓటమి తర్వాత కూడా జగన్మోహన్ రెడ్డి పై అభిమానంతో అదే పార్టీలో కొనసాగుతున్నారు. చాలా యాక్టివ్ గా పని చేస్తున్నారు. అందుకే రాష్ట్ర సమన్వయ బాధ్యతలను సతీష్ రెడ్డికి అప్పగించాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం సాగుతోంది. అయితే సజ్జల రామకృష్ణారెడ్డికి వేరే బాధ్యతలు అప్పగిస్తారని తెలుస్తోంది. కానీ సజ్జలను రాష్ట్ర సమన్వయకర్త బాధ్యతలు నుంచి తొలగిస్తే మాత్రం ఆయన ఇబ్బంది పడక తప్పదు. ఇప్పటికే సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు అజ్ఞాతంలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కేసులకు భయపడి దూరంగా వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఇటువంటి సమయంలో సజ్జల రామకృష్ణారెడ్డికి సైతం ఆ పదవులను దూరం చేస్తుండడం మాత్రం కొత్త ఆలోచనలు తెరపైకి వస్తున్నాయి. సజ్జలకు పొమ్మనలేక పొగ పెడుతున్నారా అన్న అనుమానాలు కూడా తలెత్తుతున్నాయి.

# టీడీపీ నేతలదే హవా...

విజయనగరం, ఏప్రిల్ 9, ఏపీలో కూటమి ఏకపక్ష విజయం దక్కించుకున్న జిల్లాల్లో విజయనగరం ఒకటి. దాదాపు అన్ని నియోజకవర్గాలను కైవసం చేసుకుంది కూటమి. బలమైన బొత్స సామ్రాజ్యం కూలిపోయింది. ఆ కుటుంబంలో ప్రతి ఒక్కరూ ఓటమి చవిచూశారు. అయితే ఇంతటి విజయాన్ని నిలుపుకోలేని స్థితిలో ఉంది కూటమి. అధికారంలోకి వచ్చిన పది నెలలకే విభేదాల పర్వం మొదలైంది. పతాక స్థాయికి చేరుకుంది. ముఖ్యంగా జనసేన ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లిమర్లలో పరిస్థితి నానాటికీ తీసికట్టుగా మారుతోంది. ఇక్కడ జనసేన ఎమ్మెల్యే వర్సెస్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి అన్నట్టు పరిస్థితి మారింది. రెండు పార్టీల అధినాయకత్వాలు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా ఈ ఇద్దరు నేతలు పట్టించుకోవడం లేదు. దీంతో ఇక్కడ కూటమిలో అడ్డగోలు చీలిక కనిపిస్తోంది. 2024 ఎన్నికల్లో పొత్తులో భాగంగా నెల్లిమర్ల నియోజకవర్గాన్ని జనసేనకు కేటాయించారు. ఆ పార్టీ తరఫున లోకం మాధవి పోటీ చేశారు. టిడిపి శ్రేణులు సహకరించడంతో భారీ మెజారిటీతో గెలిచారు. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మాధవి టిడిపి శ్రేణులను నిర్లక్ష్యం చేస్తున్నారన్న విమర్శ ఉంది. టిడిపిని కాదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి జనసేనలో చేరిన వారికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. తనకంటూ నియోజకవర్గంలో ఒక సొంత క్యాడర్ను తయారు చేసుకునే పనిలో పడ్డట్టు తెలుస్తోంది. 2019లో కేవలం 5000 ఓట్ల వరకు మాత్రమే తెచ్చుకున్నారు మాధవి. అందుకే ముందు జాగ్రత్త చర్యగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను తన వైపు తిప్పుకోవాలని చూస్తున్నారు. గత ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూ వచ్చారు నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు. తనకే టికెట్ వస్తుందని ఆయన ఆశలు పెట్టుకున్నారు. పార్టీ కోసం బాగానే ఖర్చు పెట్టారు. లోకేష్ పాదయాత్ర ముగింపును తన నియోజకవర్గంలో ఏర్పాటు చేయించారు. అయితే ఇక్కడ టిడిపికి మాజీమంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు ఉండేవారు. ఆయన వయోభారంతో పక్కకు తప్పుకోవడంతో బంగార్రాజుకు నియోజకవర్గ టిడిపి బాధ్యతలు అప్పగించారు. దీంతో తనకు టికెట్ ఖాయమని భావించిన కర్రోతు బాగానే కష్టపడ్డారు. పొత్తులో భాగంగా ఈ సీటును జనసేనకు కేటాయించడంతో బాధపడ్డారు. కానీ చంద్రబాబు సముదాయించడంతో జనసేన అభ్యర్థి లోకం మాధవి గెలుపు కోసం కృషి చేశారు. అయితే ఇప్పుడు అదే కర్రోతును నిర్లక్ష్యం చేస్తున్నారు ఎమ్మెల్యే మాధవి. టిడిపి క్యాడర్ తో పాటు నాయకత్వాన్ని నిర్వీర్యం చేసే పనిలో పడ్డారు. అందుకే ఇక్కడ విభేదాలు రోజు రోజుకు ముదురుతున్నాయి. పతాక స్థాయికి చేరుకుంటున్నాయి. ఎత్తుకు పైఎత్తులు అన్నట్టు సాగుతున్నాయి. కూటమి అధికారంలోకి రావడంతో కర్రోతు బంగార్రాజు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి దక్కింది. కీలకమైన మార్క్ ఫెడ్ అధ్యక్ష పదవి దక్కడంతో ఆయన సైతం నియోజకవర్గంలో దూసుకుపోతున్నారు. ఈ క్రమంలో జనసేన ఎమ్మెల్యే మాధవి తో విభేదాలు మరింత ముదురుతున్నాయి. ఎమ్మెల్యే పాల్గొంటున్న కార్యక్రమానికి కుర్రోతు హాజరు కావడం లేదు. కర్రోతు బంగారు రాజు వెళ్తున్న కార్యక్రమానికి లోకం మాధవి రావడం లేదు. దీంతో కూటమిలో ఒక రకమైన విచ్ఛిన్నకర పరిస్థితి కనిపిస్తోంది. మరోవైపు ఈ నియోజకవర్గంలో బొత్స కుటుంబం పట్టు బిగిస్తోంది. పార్టీ శ్రేణుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. అందుకే ఈ విషయాన్ని హై కమాండ్ దృష్టికి తీసుకు వెళ్లే పనిలో పడ్డాయి రెండు పార్టీల శ్రేణులు. అయితే మరోసారి అమరావతికి పిలిచి క్లాస్ పీకుతారా? లేకుంటే కీలక సూచనలు చేస్తారా? అన్నది తెలియాల్సి ఉంది.

# రజనీని అడ్డంగా బుక్ చేస్తున్న ఎంపీ

గుంటూరు, ఏప్రిల్ 9, వైసిపి నేతల విషయంలో టిడిపి నేతలు కొంతమంది కఠినంగానే వ్యవహరిస్తున్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు కొంతమంది టీడీపీ నేతలు గతంలో తమ ఇబ్బంది పెట్టిన నాయకుల విషయంలో వెనక్కు తగ్గడం లేదు. ఈ విషయంలో పల్నాడు జిల్లా ముందుంటుంది. నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు వర్సెస్ చిలకలూరిపేట మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి విడుదల రజిని ల మధ్య వాతావరణం చినికి చినికి గాలి వానగా మారింది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఎంపీ కంటే మంత్రిగా ఉన్న రజిని పవర్ ఫుల్ గా ఉండేవారు. ఆమె మాటకు వైసీపీ అధిష్టానం వద్ద కాస్త వెయిట్ ఎక్కువగా ఉండేది. దీనితో రజిని ఆడిందే ఆట పాడిందే పాటగా ఉండేది. దీనికి తోడు అధికారులు కూడా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆమెకు పెద్ద ఎత్తున సహకరించిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఇలా సహకరించబట్టే ఐపీఎస్ అధికారులను అడ్డం పెట్టుకుని.. ఒక స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి ఏకంగా రెండు కోట్ల రూపాయలు రజనీ తీసుకున్నారు అనేది టీడీపీ ప్రధాన ఆరోపణ. ఇక రజనీ విషయంలో లావు కృష్ణదేవరాయలు ఇప్పుడు దూకుడుగా ఉన్నారు. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసిన తర్వాత మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. లావు కృష్ణదేవరాయలపై ఆరోపణలు చేసిన రజిని ఆ తర్వాత ఎంపీ ఇచ్చిన స్ట్రోక్ కి కంగుతిన్నారు. ఆమె మొదలు పెట్టారని తాను ఆపే ప్రసక్తే లేదని.. ఇది ఎక్కడ వరకు వెళుతుందో చూడాలంటూ లావు కృష్ణదేవరాయలు ఘాటుగా మాట్లాడారు. చాలెంజ్ కు తగ్గట్టు ఇప్పుడు రజిని వ్యవహారాలపై ఆయన దూకుడుగా వ్యవహరిస్తున్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంతో పాటుగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆమె చేసిన అక్రమాలకు.. సంబంధించి నివేదికలను నేరుగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో పాటుగా కేంద్ర ప్రభుత్వం పెద్దలకు కూడా ఇస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రైతుల భూముల విషయంలో ఆమె అనుసరించిన వైఖరి, పాల్పడిన అక్రమాలపై సాక్షాలతో సహా ఆయన ఆధారాలను సేకరించినట్లు సమాచారం. ఆమె మరిది గోపిని అడ్డం పెట్టుకొని ఆమె పెద్ద ఎత్తున చిలకలూరిపేట నియోజకవర్గంలో అక్రమాలకు పాల్పడ్డారు అనేది ఎంపీ ఆరోపణ. ఇప్పుడు వాటిని రుజువు చేసేందుకు పక్కా.. ఆధారాలతో ఆయన రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. తాజాగా చిలకలూరిపేటలో జరిగిన పబ్లిక్ గ్రీవెన్స్ లో కొంతమంది రైతులు తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు కూడా చేసారు. రజినీ పై చర్యలు తీసుకోవాలని ఆమె మరిది గోపి పై కేసు నమోదు చేయాలని కోరారు. ఇలాగే మరికొన్ని కేసులు బయటకు వచ్చే అవకాశాలు కనబడుతున్నాయి. స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించిన వ్యవహారంలో ఏసీబీ అధికారులు గవర్నర్ అనుమతి తీసుకునే కేసు నమోదు చేశారు. దీనితో భవిష్యత్తులో రజనీకి ఇబ్బందులు తప్పవని.. ముఖ్యంగా లావు కృష్ణదేవరాయల నుంచి ఆమె మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొక తప్పదని, ఇదే ఆమె రాజకీయ జీవితాన్ని నాశనం చేసినా ఆశ్చర్యం లేదంటూ కొంతమంది కామెంట్ చేస్తున్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే


విశాఖపట్నం,విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ వాటర్ వరల్డ్ లో మృతి చెందిన బాలుడి బంధువులను ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు కే.జి.ఎచ్ మార్చురీ వద్ద పరామర్శించారు. అనంతరం పి.విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ ?. పోర్ట్ స్టేడియం విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ వాటర్ వరల్డ్ లో బాలుడు మృతి చెందిన దుర్ఘట న పై సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా వాటర్ వరల్డ్ యాజమాన్యం భద్రత ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపణలు వచ్చాయని గుర్తు చేశా రు. పై ప్రమాద విషయాన్ని పోర్ట్ చైర్మన్ దృష్టికి, కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. గతంలో పోర్ట్ స్టేడియం లో గో కార్టింగ్ కి వెళ్లిన తన మన మరాలు రోడ్డు పై పడిపోయి 45 రోజులు మంచంపై ఉందని గుర్తు చేసుకున్నారు. అయితే ఆ సమ యంలో తమవారిదే పొరపాటు అయి ఉండొచ్చని తాను ఆ ఘటన పై స్పందించలేదని చెప్పారు. వాటర్ వరల్డ్ యాజమాన్యం సేఫ్టీ ప్రికాషన్స్ అద్భుతముగా చేస్తు న్నామని తనతో చెప్పారనీ, చిన్న పిల్లలు ఆనందంగా ఆడుకోవడానికి వస్తున్నారనీ, సరియైన జాగ్రత్తలు తీసుకోవాలని తాను వారితో చెప్పానని వివరించారు. నిన్న జరిగిన ఈ ఘటనలో చిన్నారి చావుకు కారణం విశ్వనాద్ స్పోర్ట్స్ క్లబ్ యాజమాన్యం మాత్రమేనన్నా రు. ప్రమాదం జరిగిన వెంటనే మోటార్ సైకిల్ పై ట్రీట్మెంట్ నిమిత్తం తీసుకువెళ్లగా, అప్పటికే బాలుడు మృతి చెందాడని తెలిపారు. భద్ర తా ప్రమాణాలు పాటించకుం డా, డబ్బు ఆపేక్ష లక్ష్యంగా యాజమా న్యం పసిపిల్లల ప్రాణాలతో ఆడు కుంటుందని ఎమ్మెల్యే ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వేసవి సెలవుల్లో పిల్లలు మఅత్యుకూపంలోకి వెళ్లే అవకాశం ఉందని కలెక్టర్కి వెంటనే విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ మూసివేయాలని కోరారు. ఇలాంటి భద్రతా ప్రమాణాలు లేని స్పోర్ట్స్ క్లబ్ లపై రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉందని అన్నారు. పర్యాటకుల ఆనందానికి ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించని స్పోర్ట్స్ క్లబ్ లకు వెళితే మృత్యు కుహరంలోకి వెళ్లినట్లేనని, పర్యాటకులు ప్రమాదాలకు గురి కావద్దని ఎమ్మెల్యే సూచించారు.

## 12వ తేదీ పౌర్ణమి సందర్భంగా సూర్య దేవాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం..



విభారే న్యూస్ ఏప్రిల్ 09 కర్నూలు జిల్లా ప్రతినిధి..శ్రీసూర్య నారాయణ స్వామి వారి దేవాలయంలో 12-04-2025 శనివారం చైత్ర పౌర్ణమి సందర్భంగా శ్రీ రమా సహిత శ్రీ సత్య నారాయణ స్వామి వారి వ్రతములు అత్యంత వైభవోపేతంగా జరుగును..శ్రీ సత్య నారాయణ వ్రతం, శ్రీ స్వామి వారికి అత్యంత ప్రియ మైనది..కావున భక్తులు ఈ సదావకాశాన్ని వినియోగించుకొని శ్రీ రమా సహిత శ్రీ సత్య నారాయణ స్వామి వారి కృప కు పాత్రులై తమ ఇష్ట కామ్యాలను పొందగలరు..గమనిక:- ప్రధానంగా వ్రతం చేస్తున్న భక్తులు ఉదయం 9:15 నిమిషాలకు సంప్రదాయ దుస్తులతో రావాలని మనవి.. వ్రతములో భక్తులు దయచేసి పూజారికి సహకరించగలరు.వ్రతం ప్రధానంగా - 1116/-వ్రత సంకల్పం - 116/-సంప్రదిం చండి :-శ్రీధర్ శర్మ -7995202082దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబర్.. 8896123777ఆఫీసు ల్యాండ్ ఫోన్ నెంబర్ :08518-234388

## 13వ తేదీ ఆదివారం మేష సంక్రమణం సందర్భంగా సూర్యనారాయణ స్వామికి విశేష పూజలు..



విభారే న్యూస్ ఏప్రిల్ 09 కర్నూలు జిల్లా ప్రతినిధి..శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో 13/04/2025 అనగా ఆదివారం చైత్ర మాసమున మేష సంక్రమణం రోజున ఉషా ఛాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి విశేషంగా సుగంధ ద్రవ్యములతో అరుణ పారాయణ సహిత రుద్ర మన్యుసూక్త అభిషేకము జరుగును ఇందులో భాగంగా మేషరాశి వారికి జాతక రీత్యా అద్భుతమైన ఫలితాలు, ఆయురారోగ్యాలు లభించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరు అభిషేకం జలం ఇవ్వబడును.అభిషేక సంకల్పం- 116ప్రధానముగా అభిషేకం -1116 హోమ సంకల్పం -116 హోమం ప్రధానంగా -3500 సంప్రదించవలసిన నెం- సుబ్రహ్మణ్యం శర్మ -94941 11519 దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబర్.. .8896123777 ఆఫీసు ల్యాండ్ ఫోన్ నెంబరు..08518-234388

## నిషేధిత కాల్షియం కార్బైడ్ పై అవగాహన సదస్సు




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 09- నిషేధిత కాల్షియం కార్బైడ్ వినియోగంపై పండ్ల వ్యాపారస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ డిపార్టుమెంట్ మరియు ఉద్యానవన శాఖ నిషేధిత కాల్షియం కార్బైడ్ వినియోగంపై పండ్ల వ్యాపారస్థులకు పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు. ఫుడ్ పేస్ట్ అధికారులు ఉద్యానశాఖ అధికారి నాగరాజు. పండ్ల వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన వంట గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలి:-సీపీఎం...




విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-ఏప్రిల్ 9 మూడోసారి అధికారం లోకి వచ్చిన కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ధరల మీద ధరలు పెంచుతూ పేద ప్రజల నడ్డి విరిగే విధంగా పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్,పట్టణ,మండల కమిటీ సభ్యులు అక్బర్ బాషా,నక్కి హరి డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరలు మీద ధరలు పెంచుతూ ప్రజల మీద మోయలేని భారాలు వేస్తున్నారు వంట చేసుకుని తినే పరిస్థితి లేదు ప్రజలకు ఒక పూట తినే పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. గ్యాస్ ధరలు పెరగడంతో మళ్ళీ కట్టెలు పోయితెచ్చుకునే వండుకోవాల్సిన పరిస్థితి వస్తుంది . కేంద్ర ప్రభుత్వం ఎక్సేంజ్ సుంకం పేరుతో గ్యాస్ సిలిండర్ ధర పెంచుతూ పోతుండడంతో సామాన్యులపై భారం పడుతూనే ఉంది ప్రస్తుతం గ్యాస్ ధర 858 రూపాయలు ఉంటే ఒకేసారి 50 రూపాయలు పెంచడంతో 908 రూపాయలు చేరింది. పేద ప్రజలకు సామాన్య మధ్యతరగతి ప్రజలకు గ్యాస్ ధర పెను భారం అయినది. 2014 బిజెపి అధికారం రాకముందు ఒక గ్యాస్ సిలిండర్ ధర 450 ఉన్నది బీజేపీ ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత 450 ఉన్న గ్యాస్ ధరను బ్యాంక్ అకౌంట్ లో సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని చెప్పి 850 రూపాయలకు పెంచడం జరిగింది. కొన్ని సంవత్సరాలు సబ్సిడీతో కూడిన డబ్బులు బ్యాంకు ఖాతాలో కేంద్ర ప్రభుత్వం కలపడం జరిగింది. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ డబ్బులను బ్యాంకు ఖాతాల్లో జమ చేయలేదు . ప్రజలు గ్యాస్ డబ్బులు 850 రూపాయలు కట్టడంతో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అలవాటు చేసింది ఆ తర్వాత సబ్సిడీ డబ్బులు ఎత్తివేయడం జరిగింది ఎన్నికల ముందు గ్యాస్ సిలిండర్ ధర 1158 రూపాయలు చేరింది ఎన్నికల రావడం వల్ల గ్యాస్ ధరలు తగ్గించడం జరిగింది. అంతర్జాతీయ ఎక్స్చేంజ్ సుంకము ధరలు తగ్గించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం రాకముందు 100 రోజుల్లో ధరలు తగ్గిస్తామని వాగ్దానం చేయడం జరిగింది ధరలు తగ్గించ పోగా ప్రజల మీద గ్యాస్ సిలిండర్ ధరలు పెంచి ప్రజల మీద మోయలేకున్న భారం వేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన గ్యాస్ సిలిండర్ ధర తగ్గించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాము. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం రాకముందు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల తగ్గిస్తామని చెప్పి ఈరోజు కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్నాడు అదేవిధంగా జనసేన పవన్ కళ్యాణ్ కేంద్రంలో రాష్ట్రంలో ప్రభుత్వాలకు ప్రజల మీద భారం పడితే నేను ప్రశ్నించే అధికారం నాకుంది ప్రజల వైపు అండగా నిలబడి మాట్లాడుతానని వాగ్దానం చేయడం జరిగింది పవన్ కళ్యాణ్ ఈరోజు గ్యాస్ పెట్రోల్ డీజిల్ పెరుగుతుంటే ప్రజల వైపు మాట్లాడక మోడీ ప్రభుత్వానికి భజన చేయడానికి సిద్ధంగా ఉన్నాడు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాల్లో గ్యాస్ దీపం పథకం అని సంవత్సరానికి మూడు సిలిండర్ ఉచితంగానే మాట ఇవ్వడం జరిగింది. 2024 వ సంవత్సరంలో దీపావళి నుండి సబ్సిడీ అమలు చేస్తామని చెప్పినారు నూటికి పదిమందికి సబ్సిడీ రుణాల పడిన తప్ప మిగతా 90 శాతం ప్రజలకు దీపం పథకం మీద సబ్సిడీ రుణాల పడలేదు ఒకవైపు సూపర్ సిక్స్ లో దీపం పథకం అమలు చేసిన అనే వాగ్దానాలు . పేపర్ కు టీవీలకు ప్రచారం చేయడం జరుగుతుంది. కానీ ప్రజలు దగ్గరకు వస్తే బ్యాంక్ అకౌంట్ లో దీపం పథకం కింద సబ్సిడీ రుణాల పడలేదని ప్రజలు త్రీవంగా వ్యతిరేకిస్తున్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ సిలిండ ధర వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జె.అశోక్, శ్రీనివాసులు,హుస్సేన్ బాషా, రమేష్,మస్తాన్ వలి,సుధాకర్, మహేందర్ నాయుడు, తదితరులు పాల్గొనడం జరిగింది.డోన్×

## జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి: మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 09-గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో ఏప్రిల్ 10 తేదీ స్థానిక బొమ్మల సత్రం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , ఎంఇ గుర్రప్ప యాదవ్ , కోఆర్డినేటర్ బాల వీరభద్రారెడ్డి తో కలిసి మంత్రి ఎన్ఎండి ఫరూక్ పోస్టర్లను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 14 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొనబోతున్నాయని . దాదాపు 600 పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు . 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు . ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రివర్యులు నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## బుధవారం కోటవీధిలోని అంగన్వాడి సెంటర్లో పోషణ - పక్వాడ..



విభారే న్యూస్ ఏప్రిల్ 09 ఎమ్మిగనూరు..ఏప్రిల్ 08.04.2025 నుండి 22.04.2025 అర్బన్ 2 లో పోషణ పక్వాడలోభాగంగా,సి. నెం. 64 ఐ సి డి ఐ ఎస్ సిడిపిఓ మోడ్ సఫీరున్నీసా భోగం, సూపర్ వైజర్స్ మేడం నీలమ్మ, రాధ హాజరు అయ్యారు. తల్లులకు పోషణ పైన పౌష్టికాహార తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు పైన, సీజనల్ ఫ్రూట్స్ ఆకు కూరలు, కూరగాయలు పుష్కలంగా అందు బాటుల దొరికిన వాటిని విరివిగా వాడాలని, గర్భవతులు బాలింతలకు, తల్లులకు, అవగాహన కల్పించడం జరిగింది. అంగన్ వాడిటీచర్లు పాల్గొన్నారు.. బుధవారం రోజు జరిగిన పోషణ పక్వాడ కార్యక్రమానికి 38వ నెంబర్ నుండి 75వ నెంబర్ సెంటర్ వరకు 38 సెంటర్ల వాళ్ళు ఈ కార్యక్రమానికిహాజరయ్యినిర్వహించారు..

## జాతీయ కాంగ్రెస్ ప్లీనరీ సదస్సుకు హాజరైన యం సుధాకర్ బాబు...



విభారే న్యూస్ ఏప్రిల్ 09 కర్నూలు జిల్లా ప్రతినిధి.. అహ్మదాబాద్ లో జరుగు జాతీయ కాంగ్రెస్ ప్లీనరీ సదస్సుకు మాజీ ఎమ్మెల్సీ, మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ డిసిసి అధ్యక్షులు, ఏఐసిసి సభ్యులు ఎం సుధాకర్ బాబు, ఉభయ జిల్లాల కాంగ్రెస్ నాయకులు నంద్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏఐసీసీ సభ్యులు జె లక్ష్మీ నరసింహ యాదవ్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు, ఏఐసీసీ సభ్యులు ఎం నాగ మధు యాదవ్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ముర్షిద్ పీర్ ఖాద్రి, సయ్యద్ నవీద్ మొదలగు నాయకులు అహ్మదాబాద్ లో జరుగు అఖిలభారత జాతీయ కాంగ్రెస్ ప్లీనరీ సదస్సుకు హాజరయ్యారు.

## మార్కెట్లో పారిశుద్ధ్య పనులు తనిఖీలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 09- నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ కూరగాయల మార్కెట్ లో పారిశుద్ధ్య పనులను అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ బుధవారం పరిశీలించారు. పేరుకుపోయిన చెత్త తొలగింపుకు పటిష్ట ప్రణాళిక రూపొందించుకొని పరిశుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని సచివాలయ పారిశుధ్య సెక్రటరీలకు సూచించారు. అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ మాట్లాడుతూ శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అక్కడ ఆవులు తిరగడం చూసి వాటి యజమానులను హెచ్చరించడం జరిగిందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తిష్ట వేసిన వాహనాలను తీపీయడం జరిగిందన్నారు. అసిస్టెంట్ కమిషనర్ వెంట శానిటేషన్ సిబ్బంది. సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ప్లాస్టిక్ వినియోగానికి కట్టడి పడేనా!

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 09-ప్లాస్టిక్ విన యోగంతో పర్యావరణానికి హాని కలుగుతోంది. మరోవైపు ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటోందని పర్యావరణ ప్రేమికులు మొత్తుకుంటున్నా మార్పు రావడం లేదు. మున్సిపాల్టీ పరిధిలోని పలు దుకాణాల్లో ప్లాస్టిక్ అమ్మకాలు జోరుగా సాగుతున్న అధికారులకు పట్టడం లేదు. రెండు వారాల కిందట జిల్లా కలెక్టరు కార్యాలయ ఆవరణలో జరిగిన సభలో ప్లాస్టిక్ నివారణకు చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా అమలు కాలేదు. వీధుల్లో ఎక్కడచూసినా ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు, కంచాల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అధికారులు ఎప్పుడో వారికి తోచినపుడు ఒకటి రెండు రోజులు దాడులు చేసి చేతులు దులుపు కొంటున్నారు. రోజూ పట్టణంలో రూ. 2 లక్షల పైనే విలువ చేసే ప్లాస్టిక్ వస్తువుల క్రయవిక్రయాలు సాగుతున్నాయి. రోడ్ల పక్కన, మురుగు కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు దాదాపు టన్నుల వరకు పోగ వుతున్నాయంటే పరిస్థితి ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇవి కాలువలో మురుగ ప్రవాహానికి తీవ్ర ఆటంకంగా మారాయి. "అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ వివరణ ఇచ్చారు"-- పరిశీలించి చర్యలు తీసుకుంటాంప్లాస్టిక్ అమ్మకాలు, వినియోగం జరగకుండా పట్టణంలో పెద్దఎత్తున దాడులు నిర్వహిస్తాం. దుకాణాల వారు ప్లాస్టిక్ వస్తువులను అమ్మకూడదని సమావేశాలను ఏర్పాటు చేసి చెప్పినా ఖాతరు చేయడంలేదు. పట్టుబడితే పెద్దమొత్తంలో జరిమానా విధిస్తాం. ప్రజలు తక్కువ మైక్రాన్ మందం ఉన్న ప్లాస్టిక్ వస్తువులను కొనకూడదు. అని ఆయన అన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190